మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# రెండు సెషన్లు.. 13రోజులు..

- నేటి నుంచి డీఎస్సీ పరీక్ష
- ఉమ్మడి జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాలు
- కంప్యూటర్ బేస్డ్ ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహణ
- హాజరుకానున్న 11500మంది అభ్యర్థులు
- ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం



**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త:** నిరుద్యోగులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి నిర్వహించే డీఎస్సీ పరీక్ష నేటి నుంచి నిర్వహించనున్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి ఆయా జిల్లాల విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి జిల్లాలో డీఎస్సీ రాసే అభ్యర్థులు 11500మంది ఉండగా రెండు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నారు. నేటి నుంచి ఆగస్టు 5వరకు పరీక్ష ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్ష నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా కొన్ని రోజులుగా డీఎస్సీ పరీక్ష వాయిదా వేయమని నిరుద్యోగులో ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించగా గురువారం కోర్టులో హియరింగ్ ఉన్నది.

### రెండు సెషన్లు..

డీఎస్సీ పరీక్ష ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనుండడంతో ఉమ్మడి జిల్లాలో కేవలం రెండు కేంద్రాలు ఏర్పాటు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లి వద్ద ఉన్న ఫాతిమా విద్యాలయం, ధర్మాపూర్ వద్ద ఉన్న జేపీఎన్‌సీఈ విద్యాలయాల్లో పరీక్ష నిర్వహించేందుకు అధికారం యంత్రాంగం ఏర్పాటు చేసింది. ఈ మేరకు పరీక్షా నిర్వహకులతో పాటు ఇన్విజిలేటర్లకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేశారు. పరీక్షా కేంద్రంలో నీటి వసతి, టాయిలెట్ తదితర ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచనున్నారు. మొదటి విడుత ఉదయం 9గంటల నుంచి 11:30గంటల రెండో సెషన్ వరకు మధ్యాహ్నం 2గంటల నుంచి 4:30 గంటల వరకు ఉంటుంది. పరీక్ష నిర్వహణకు సంబంధించి పరిశీలకులుగా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు, సీనియర్ హెచ్‌ఎంలను నియమించారు.

### అభ్యర్థులు..ఇవీ నిబంధనలు..

- పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు రెండు గంటల ముందే కేంద్రానికి చేరుకోవాలి
- నిర్ణీత సమయానికి గంటన్నర ముందు నుంచే కేంద్రంలోని అనుమతి ఇస్తారు.
- పరీక్ష సమయానికంటే 15నిమిషాలు ముందుగానే గేట్లు మూసేస్తారు.
- అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్, ప్రభుత్వం గుర్తింపు కార్డు, బాల్‌పాయింట్ పెన్ను వెంట తెచ్చుకోవాలి
- గడియారాలు, ఇతర డిజిటల్ వాచ్‌లు, పరికరాలు, సెల్‌ఫోన్లు ఏవీ కేంద్రంలోకి అనుమతి లేవు
- సదరం సర్టిఫికేట్ ఉన్న వారు తప్పనిసరి కేంద్రానికి సర్టిఫికేట్ తీసుకురావాలి
- పరీక్ష ప్రారంభం నుంచి చివరి వరకు పూర్తిగా పరీక్షా కేంద్రంలోనే ఉండవలెను.

# పదవి ప్రజలు పెట్టిన బిక్ష

- ప్రతిరోజు 3 గంటలు రైతు సమస్యలపై దృష్టి సారించాలి
- నేడు రైతన్నలకు లక్ష రూపాయల రుణమాఫీ
- అన్నదాత అభ్యున్నతికి అందరం కలిసి పని చేద్దాం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

4





కస్తూర్బా విద్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు

## పోటీ పరీక్షలు వాయిదా వేస్తే
# నిరుద్యోగులకే నష్టం

- ప్రతి ప్రక్షాల మాటలు నమ్మి మోసపోద్దు
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ చిన్నాభిన్నం చేసింది
- కల్వకుర్తి నియోజకవర్గాన్ని విద్యా, వైద్య రంగంలో అభివృద్ధి పరుస్తాం ..
- పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం..
- కడ్తాల్‌లో రూ.3.5కోట్లతో నిర్మించిన కస్తూర్బా విద్యాలయం ప్రారంభోత్సవంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, వీర్లపల్లి శంకర్, చిక్కుడు వంశీకృష్ణ




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**కల్వకుర్తి, జూలై 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోటీ పరీక్షలను వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టమని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కల్వకుర్తి పూర్వపు నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రంలో రూ.3.5 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కస్తూర్బాగాంధీ విద్యాలయాలను కాంగ్రెస్ హయంలోనే ప్రారంభించారని గుర్తు చేశారు. పది సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగులు ప్రతి ప్రక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రణాళిక బద్దంగా చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని, గత ఎనిమిది నెలల నుంచి ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గాన్ని విద్యా, వైద్య రంగంలో అభివృద్ధి పరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.



### నేటి నుంచి రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం...

అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు ఇచ్చిన రుణమాఫీ ప్రక్రియను నేటి నుంచి ప్రారంభిస్తామని మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావులు అన్నారు. ఆగస్టు 15 వరకు ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 వేల కోట్ల - మిగతా3లో..



మంత్రులను సన్మానిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

# రుణమాఫీ సంబరాలు



- మండలానికి ఒక రైతు వేదిక చొప్పున ఎంపిక
- ఒక్కో వేదికలో 200 మంది రైతులతో సంబరాలు
- నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి
- రైతుల సంబరాలకు ఏర్పాట్లు చేయాలని
- కలెక్టర్లకు ఆదేశం



**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 17 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ పథకం అమలు చేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున రైతుల సంబరాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మండలానికి ఒక రైతు వేదిక చొప్పున ఎంపిక చేసి సుమారు 200 మంది రైతులతో రుణమాఫీ సంబరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నది. రుణమాఫీని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్ ఇప్పుడు అమలు చేస్తున్న తరుణంలో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది.

### సంబరాలకు ఏర్పాట్లు చేయండి

**మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశం**



రైతు రుణమాఫీలో భాగంగా ఈనెల 18న రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ పొందిన రైతులతో రైతు వేదికలో సంబరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై బుధవారం ఆమె జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వ్యవసాయ శాఖ ఈఏడిలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రూపాయలలోపు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ ప్రకటించిందని, ఇందులో భాగంగా గురువారం లక్ష రూపాయలలోపు రుణాలున్న రైతుల రుణమాఫీ చేయడం జరుగుతున్నదని, ఇందుకు సంబంధించి రైతుల వివరాలన్నీ వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్లకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు రుణమాఫీ పొందిన రైతులు గురువారం సాయంత్రం 4 గం.ల వరకు సంబంధిత రైతు వేదికల వద్దకు చేరుకుంటారని, సాయంత్రం 4 గం.లకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రుణమాఫీ పొందిన రైతులతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా మాట్లాడనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకుగాను జిల్లాలోని మండలంలోని ఒక రైతు వేదిక చొప్పున 16 మండలంలోని 16 రైతు వేదికల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా అసెంబ్లీ నియోజవర్గాలలో సంబంధిత ఎమ్మెల్యేలు పాల్గొంటారని, సాయంత్రం 4 గం.లకు రాష్ట్ర ముఖ్యమంత్రి కొద్దిమంది రైతులతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి మండలం నుండి సుమారు 200 మంది రైతులు రైతు వేదికల వద్ద సంబరాలలో పాల్గొననున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎల్‌డీఎం భాస్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, మండలాల వ్యవసాయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

### రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

**నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ మొదటి దశలో రూ.1లక్ష వరకు రైతుల ఖాతాల్లో జమ కానున్న సందర్భంగా ఈ నెల 18న జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 రైతు వేధికల్లో సాయంత్రం 4 గంటలకు నిర్వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్, రుణమాఫీ సంబురాల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గురువారం ఈ నెల 18న లక్ష రూ॥ల వరకు రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం చేయనున్న సందర్భంగా గురువారం సాయంత్రం లోగా అర్హులైన 46780 మంది రైతులు రుణఖాతాల్లో రూ.1లక్ష డబ్బులు ఈ నెల 18న గురువారం నుంచి రానున్న వారం రోజుల వ్యవధిలో - మిగతా4లో..

# బహుజన వీరుడు పండగ సాయన్న..

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- పండగ సాయన్న ఆశయ సాధన అందరి బాధ్యత
- హన్వాడ విగ్రహావిష్కరణలో మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ
- హాజరైన మక్తల్ ఎమ్మెల్యే వాటికి శ్రీహరి



పండగ సాయన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపి డికె.అరుణ,ఎమ్మెల్యేలు యెన్నం,వాకిటి శ్రీహరి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 17 ప్రభాతవార్త :** బహుజన వీరుడు పండగ సాయన్న అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో బహుజన వీరుడు పండగ సాయన్న విగ్రహాన్ని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, నీలం మధు, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, మాజీ మంత్రి పి. చంద్రశేఖర్, ఎన్‌పి వెంకటేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ -మిగతా4లో..

## పండగ సాయన్న చరిత్రను వక్రీకరించారు

- బీఆర్ఎస్ హయాంలోనే వెలుగులోకి..
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి



పండగ సాయన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్, నవీన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 17 ప్రభాతవార్త :** పండుగ సాయన్న చరిత్రని వక్రీకరించారని, బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లామని మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో పండగ సాయన్న విగ్రహ ఆవిష్కరణలో వారు పాల్గొని మాట్లాడారు. పండగ సాయన్న సమాధిని పట్టించుకోలేదని, తానే ఎమ్మెల్యే అయిన తరువాత అక్కడ సమాధి నిర్మించినట్లు తెలిపారు. ఆయన గురించి బెక్కెం జనార్ధన్ రాసిన పుస్తకంను రాష్ట్ర స్థాయిలో విడుదల చేశామని, పండగ సాయన్న కుటుంబ సభ్యులను అన్ని రకాలుగా ఆదుకున్నామని పేర్కొన్నారు. తన హయాంలో ముదిరాజ్ భవన్‌కు రూ. 3 కోట్ల నిధులు ఇచ్చామని, వీరన్నపేటలో కోటితో, పాత పాలమూరులో ముదిరాజ్ భవన్ నిర్మాణం చేశామని గుర్తు చేశారు.

## బొడ్డు శ్రీధర్‌రెడ్డి
# హత్యపై దర్యాప్తు

- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఐజి సత్యనారాయణ
- మంత్రి జూపల్లి అభ్యర్థనతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

4



# పంటల రుణమాఫీ చారిత్రాత్మకం

- సంబరాల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- ఎంపి అరుణ రుణమాఫీపై విమర్శలు చేయడం తగదు
- పాస్‌బుక్ ఆధారంగా ఏకకాలంలో రూ. 2 లక్షలు మాఫీ
- డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 17 ప్రభాతవార్త :** రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తుండడం దేశంలోనే ఒక చారిత్రాత్మకమని డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించారని, ఆ మేరకు సీఎ రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రైతులకిచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని అన్నారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి -మిగతా4లో



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## ప్రజా సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

**- లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే**



**దేవరకద్ర,జులై 17 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి అన్నారు.దేవరకద్ర మండలానికి చెందిన దాదాపు 22 మంది లబ్దిదారులకు షాదిముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే హామి ఇచ్చిందో ఆ హామీల్లో భాగంగా ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి అందించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.ప్రభుత్వం ఏదైతో చేస్తుందో ఆది ఖచ్చితంగా చేస్తుందన్నారు.ప్రజాసంక్షేమమే ప్రభుత్వం ప్రధాన ధ్యేయం అన్నారు. బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి,తహశీల్దార్ శరత్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి,కౌకుంట్ల మండల అధ్యక్షుడు రాఘువేందర్‌రెడ్డి దేవరకద్ర పట్టణ అధ్యక్షుడు ఆదిహన్మంత్‌రెడ్డి,నాయకులు కిషన్‌రావు,నరసింహ్మారెడ్డి,కొండ గోవర్ధన్‌రెడ్డి,రాజు,రాంపండు, నరసింహ్మా,కోన రాజశేఖర్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్లకు దట్టీలు సమర్పించిన ఎమ్మెల్యే..



**ఉట్కూర్,జులై 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మొహరం వేడుకల్లో భాగంగా భక్తి శ్రద్ధలతో దట్టీలను స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమర్పించారు. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ దేవరి మల్లప్ప ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం పీర్ల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రజలందరు కలిసి మెలిసి పండగను నిర్వహిస్తున్నారని మొక్కుకున్న మొక్కులను సమర్పించుకుంటూ భక్తి శ్రద్ధలతో కందుర్లను చేస్తారని హాసన్, హుసేన్ పీర్లు ఉదయం 9 గం.లకు దేవినగర్ దగ్గర ఆనవాయితీగా వస్తున్నట్లు ఉయ్యాలలో వేస్తారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు అధికారులు కావాల్సి ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఎక్కడ నుంచి వచ్చిన భక్తులు తాము కోరుకున్న కోరికలు నెరవేరుతాయనే నమ్మకంతో మొక్కులు చెల్లిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎల్కోటి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దుర్గం శ్రీనివాస్, శివరామరాజు, ఎల్కోటి లక్ష్మికాంత్‌రెడ్డి, కుప్పు శంకర్, రవి, గోపాల్‌రెడ్డి, సమీవుల్లా, మల్లేపల్లి అశోక్ పాల్గొన్నారు.

## రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలకు ఏర్పాట్లు

**ఉప్పునుంతల,జులై 17 ప్రభాతవార్త :** పంట రుణాల మాఫీ లబ్దిదారులతో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంట రుణమాఫీ ప్రత్యక్ష కార్యక్రమాన్ని వీక్షించేందుకు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాట్లను చేసినట్లు మండల వ్యవసాయ అధికారిణి సునిత తెలిపారు. రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని నేడు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చే లాంఛనంగా ప్రారంభమయ్యే కార్యక్రమాన్ని వీక్షించవచ్చని అందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. అదే విధంగా లబ్దిదారులతో నేరుగా ముఖ్యమంత్రితో మాట్లాడవచ్చని ఆమె వెల్లడించారు. బ్యాంకుల ద్వారా పొందిన పంట రుణాలను నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఆమె తెలిపారు. అనంతరం రైతు వేదికలో రైతు రుణమాఫీ లబ్దిదారులచే సంబరాలను నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. రైతు రుణమాఫీ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు అన్ని గ్రామాల నుంచి రైతులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## భక్తులతో కిక్కిరిసిన వైష్ణవ ఆలయాలు...



**కల్వకుర్తి, జూలై 17 ప్రభాతవార్త:** కల్వ కుర్తి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం తొలి ఏకా దశి సందర్భంగా భక్తులు వైష్ణవ, వెంకటేశ్వర శివాలయాల్లో అభిషేకాలు, వ్రతాలు, ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఆశాఢ మాసంలో వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశి అంటారన్నారు. భక్తులందరు ఉపవాస దీక్షలతో కేవలం పండ్లు తిని పూజలు చేయడం వల్ల అన్నిశుభాలు కలుగుతాయని, భగవంతుతు మంచి ఆయురారోగ్యాలు,అష్టశ్వైర్యాలు ఇస్తారని పురణాలు చెబుతాయన్నారు.మరుసటిరోజు గురువారం ద్వాదశి ఉదయాన్నే దేవాలయంలో పూజలు నిర్వహించి ఇంట్లో భోజనంతో ఉపాసన ముగుస్తుందన్నారు. హిందువులు జరుపుకునే పండుగలు ప్రారంభమవుతాయని, శ్రావణ మాసంలో గ్రామ దేవతలకు మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలు జరుపుకుంటారన్నారు. దేవాలయాలకు వచ్చే భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడంతో స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. మండలంలోని శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవాలయం వద్ద భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

**ఇటిక్యాల జులై 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఉప్పరి హనుమంతు 70 సంవత్సరాల వ్యక్తి కొండేరు గ్రామ శివారులోని బావిలో పడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎర్రవల్లి గ్రామానికి చెందిన మృతుడు ఉప్పరి హనుమంతు వయసు పైబడినందున గ్రామంలో తిరుగుతూ ఖాళీ సీసాలు సేకరించి వాటిని అమ్ముకుని వచ్చిన డబ్బులతో కల్లు తాగుతుండే వారని అలాగే కొంత మతిస్థిమితం కూడా సరిగ్గా లేకపోయేదని నెల 14వ తేదీన రాత్రి సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లాడని ఈరోజు వరకు ఇంటికి తిరిగి రానందున చుట్టు పక్కల గ్రామాలలో అలాగే బంధువుల దగ్గర వెతికిన ఆచూకి లభించలేదని అయితే బుధవారం కొండేరు గ్రామ శివారులోని కొట్టం ఇంజనీరింగ్ కాలేజీ వెనుకభాగంలో గల వ్యవసాయ బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం బావిలో పడిఉన్నట్లు తెలుసుకున్నామని కుటుంబసభ్యులు అక్కడికి వెళ్లి చూడగా తమ తండ్రిగా గుర్తు పట్టినట్లు తమ తండ్రి మరణం పై ఎలాంటి అనుమానం లేదని మృతుడి కుమారుడు పరుశురాముడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

## ఘనంగా పండగ సాయన్న జయంతి వేడుకలు



**ఉట్కూర్,జులై 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పాతపేట దగ్గర పండగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండగసాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ సోదరులు, పెత్తందారులకు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బందూకు ఎత్తి బహుజనుల పక్షాన పోరాటం చేసి నల్లమల ఉద్యమ వీరుడు, భూస్వాముల ఆట కట్టించి పేదల ఆకలి తీర్చిన పోరాట యోధుడు అని తెలిపారు. అలాగే పోరాటాల తెలంగాణ అధ్యక్షుడు తెలంగాణ రాబిన్ హుడ్ అంటారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శివరామరాజు, ముద్దం రాము, సంతపురం రవి, అశోక్, లక్ష్మణ్, సుభాష్ పాల్గొన్నారు.

## కమనీయంగా శ్రీ స్వామివారికి లక్ష పుష్పార్చన



**చిన్నచింతకుంట,జులై17 ప్రభాతవార్త:**ఆషాడ మాసంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం శ్రీ కురుమూర్తి స్వామి పుణ్యక్షేత్రంలో స్వామి వారికి లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమం కమనీయం, రమణీయంగా జరిగింది. వేద పండితులు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ప్రధాన ఆలయంలో ఉంచి శాస్రోక్తంగా స్వామివారికి లక్ష పుష్పార్చన పూజలను ఆలయ ప్రధాన అర్చకులు, వెంకటయ్య ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ పూజలో భక్తులు పాల్గొని శ్రీదేవి,భూదేవి సమేత శ్రీనివాసుడికి లక్షపుష్పార్చనను కన్నులారా వీక్షించి పునీతులయ్యారు. మండలంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. తొలి ఏకాదశి రోజున భక్తులు ఉవాస దీక్షలు చేపడతారు. నూతన దంపతులు శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, మాజీ దేవస్థాన ఛైర్మన్లు సురెందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**- వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు.. - భక్త జనసందోహంతో పులకించిన మన్యంకొండలు**



మన్యంకొండలో స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు



అలంకరణలో మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దంపతుల వారు

**దేవరకద్ర,జులై 17 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధావారం తొలి ఏకాదిశి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది దేవస్థానంలో తొలి ఏకాదిశి పర్వదిన వేడుకలను ఘనంగా అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా స్వామి వారికి పలు పూజా కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు దేవస్థానం ముందున్న కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఒక్కసారిగా భక్తులు తరలిరావడంతో మన్యంకొండ దేవస్థానం భక్తజనసందోహంతో పులకించి పోయింది.విశేష దినోత్సవం సందర్భంగా స్వామి వారిని వివిధ రకాల బంగారు ఆభరణాలు,వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.అలాగే దేవస్థానం దిగువ కొండ వద్దనున్న శ్రీ అలివేలు మంగతాయారు దేవస్థానంలో కూడ వివిధ పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ్మాస్వామి వారి దేవస్థానంలో కూడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.విశేష దినోత్సవం సందర్భంగా మన్యంకొండ దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజశ్,నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి.. వైష్ణవాలయాల్లో పోటెత్తిన భక్తులు



పాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

**బిజినేపల్లి, జులై 17 ప్రభాతవార్త :** మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన రోజుగా తొలి ఏకాదశి అనాదిగా ప్రాచుర్యంలో ఉండడంతో వైష్ణవ దేవాలయాలు తెల్లవారుజాము నుంచి భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. భక్తులు ఉపవాస దీక్షతో తీసుకొచ్చిన నైవేద్యాలను స్వామివారికి అర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రంతో పాటు పాలెం ఖనాపూర్, గంగారం, వట్టెం, లట్టుపల్లి గ్రామాల్లోని వైష్ణవాలయాల్లో తొలి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచి అర్చకులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అఖండ భజన కార్యక్రమాన్ని చేపట్టారు. తొలి ఏకాదశి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు, సకల శుభాలు కలిగించాలని ప్రార్థించారు. ఆషాడంలో వచ్చే ఏకాదశిని ప్రజలందరూ ఏడాదిలో వచ్చే పండుగలకు ఇదే మొదటి పండుగగా జరుపుకుంటారని ఏకాదశి పండగను ప్రతి ఇంటా ఆనందంగా జరుపుకోవాలని పలువురు ప్రజా ప్రతినిధులు ఆకాంక్షించారు. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో పెద్ద ఎత్తున సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.

## డబుల్ బెడ్‌రూం లబ్దిదారులకు ఇండ్ల పట్టాలివ్వాలి...



లబ్దిదారుల సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

**కల్వకుర్తి, జూలై 17 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని డబుల్ బెడ రూం లబ్దిదారుల సమావేశం బుధవారం టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. భవిష్యత్తు కార్యచరణపై డబుల్‌బెడ్‌రూం లబ్దిదారులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ డబుల్‌బెడ్ రూం లబ్దిదారులను గత సంవత్సరం మే నెలలో లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేస్తే ఈ రోజు వరకు ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కిరాయి ఇండ్ల అద్దెలు కట్టలేక, ఉండటానికి ఇండ్లు దొరకక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో పనులు పూర్తి కాలేదని 6 నెలలు ఆపారని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్న లబ్దిదారులకు ఇండ్లు అందజేయకపోవం చాలా బాధకరంగా ఉందన్నారు. అదే విధంగా గత నెలలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి డబుల్‌బెడ్‌రూంలను సందర్శించి అధికారులతో మాట్లాడారని, విద్యుత్ కోసం రూ.50లక్షల అవసరం ఉంటుందని, రూ.20లక్షలు మంజూరయా ్యయని, ఇంకా రూ.30లక్షలు మంజూరు చేయాల్సి ఉందని తెలిపారు. త్వరలో నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేసి ఇండ్ల పట్టాలిస్తామని సూచించిన నేటికి ఎలాంటి పనులు చేపట్టలేదని దుయ్యబట్టారు. ఎవరి ఇండ్లు వారికి కేటాయిస్తే వారు దీపాలు పెట్టుకొని అయిన ఉంటారని లబ్దిదారులు పేర్కొన్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంచే కార్యక్రమం చేపట్టాలనా ్నరు. సమావేశంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారులు పద్మ, శ్రీనివాసులు, నరసింహ, వెంకటయ్య, రాణి, నూర్జహబేగం, సైదులు, సుభాన్, రవి, శేఖర్, భాగ్యమ్మ, ఉమాదేవి, సరిత, ఖాజాబీ, అలివేల, మంజుల, ముత్యాలు తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఆలయాల్లో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు



శివునికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

**ఉప్పునుంతల,జులై 17 ప్రభాతవార్త :** ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి పండగను బుధవారం మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకు న్నారు.మహిళలు,భక్తులు పెద్దసంఖ్యలో ఆయాగ్రామాలలో ఉన్న శివాలయాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మండల పరిధిలోని ఉప్పునుంతల, వెల్టూరు, తాడూరు, పెనిమిళ్ళ తదితర గ్రామాలలో శివాలయంలో ప్రత్యేక పూజలు అదేవిధంగా నల్లమలలో కొలువుదీరిన లొద్ది, శ్రీశైలం ఉత్తర ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర, శ్రీశైలం క్షేత్రాలను దర్శించేందుకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ ఏకాదశి ప్రజలలో ఉండే చైతన్యానికి ప్రతీక. యోగ నిద్ర అంటే భూమిపై రాత్రి సమయాలు పెరుగుతున్నాయని చెప్పటానికి సూచన. అంటే ప్రజలలో నిద్ర సమయాలు పెరుగుతున్నాయన్నమాట. వానాకాలంలో వచ్చే మొదటి ఏకాదశి కనుక దీనిని తొలి ఏకాదశి అని లౌకికంగా చెబుతారు పండితులు. ఏకాదశి అంటే పదకొండు. అయిదే జ్ఞానేంద్రియాలు, అయిదు కర్మేంద్రియాలు, మనస్సు కలిపి మొత్తం పదకొండు, వీటిని మనిషి తన ఆధీనంలోకి తీసుకువచ్చి వాటనన్నిటిని ఒకటిగా చేసి, అప్పుడు దేవునికి నివేదన చేయాలి. దీనివలన మనిషికి సహజంగా అలవడే బద్దకం దూరమవుతుందని, రోగాలు దరి చేరకుండా ఉంటాయని, ఇంద్రియ నిగ్రహం పెరుగుతుందని ఒక నమ్మకం. రాత్రి వేళల్లో ఆలయాల వద్ద భజన మండలిలతో భజన చేయడం,జాగరణ చేశారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీ కేదారేశ్వర ఆలయంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## భక్తి శ్రద్ధలతో మొహరం వేడుకలు



మొహరం వేడుకలను తిలకిస్తున్న గ్రామస్తులు

**ఉప్పునుంతల,జులై 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రజలు మొహరంవేడుకలను బుధవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. గ్రామాల్లోని పీర్ల చావిడిలలో గత మూడు రోజులుగా వేడుకలను జరుపుకున్నారు. ఆయా గ్రామాల ముజావర్లు పీర్ల చావిడీలను విద్యుద్దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా మొహరం వేడుకలో హిందూ, ముస్లిం సోదరులు కలిసి పాల్గొంటారు. ఇందులో భాగంగా పీర్లకు బెల్లం, మాలిజా, బెల్లం పానకం, పాలతో తయారు చేసే పానకాలను నైవేద్యాలుగా సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల పీర్లచావిడి (మసీదు) వద్ద పెద్ద సంఖ్యలో యువకులు డప్పు చప్పుళ్లతో అలాయ్ ఆడి తమ భక్తిని చాటుకున్నారు. తప్పెట దరువుకు అనుగుణంగా ఆడే యువకులు ఆడే అలాయ్ ఆటను తిలకించడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. అదేవిధంగా వృద్ధులు, మహిళలు తమ వంతు భాగంగా అలాయ్‌లో కట్టెలను వేసి తమ భక్తిని చాటుకున్నారు. ముస్లిం సోదరులు పదవ రోజైన ఆషురా దినాన ప్రత్యేక ఉపవాసాన్ని పాటిస్తారు. పదవరోజు సాయంకాలం మహిళలు పెద్ద ఎత్తున మాతం ఆడి హసేన్, హుసేన్‌లను స్మరించుకుంటారు. అదేవిధంగా వంశపరారంపర్యంగా వస్తున్న ప్రత్యేక వేషాలతో మొహరం వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. సాయంత్రం వేళ జాతరను తలపించే విధంగా ప్రత్యేక దుకాణాలు వెలిశాయి. భక్తులు మొక్కులు చెల్లించే కార్యక్రమం రాత్రి వరకు కొనసాగింది. పీర్లను నిమజ్జనం చేసే కార్యక్రమంలో భాగంగా దారి పొడవునా ప్రతి ఒక్కరు చివరి సారిగా పీర్లను మొక్కి ఘనంగా వీడ్కోలు పలికారు.

## పండుగ సాయన్నకు ఘనంగా నివాళులు



పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ముదిరాజ్ సంఘం నాయకులు

**ఆత్మకూర్ జులై 17 ప్రభాతవార్త :** నిజాం నిరంకుశ పాలన వ్యతిరేకంగా పోరాటం చేసి భారత దేశ స్వాతంత్ర విపత్తు కోసం పోరాడిన పండుగ సాయన్నకు ఆత్మకూరు పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ముదిరాజ్ సంఘం నాయకులు ఆశ్విని కుమార్ గడ్డమీద శ్రీనివాసులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ ప్రజల కోరిక మేరకు భారత దేశంలో తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేసిన గొప్ప పోరాట యోధులుగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు వాకిటి వెంకటన్న, వాకిటి విష్ణు మేస్త్రి , వెంకటన్న, పిట్టల శ్రీనివాసులు, నాగరాజు, ముదిరాజ్ పరుశరాం తదితరులతో పాటుగా పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అందుల పాఠశాలలో కరాటే శ్రీను 25వ వర్ధంతి వేడుకలు



**గద్వాల ప్రతినిధి జులై 17 ప్రభాతవార్త:** కరాటే సత్యం బంగారు శంకరయ్య ఆధ్వర్యంలో అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గద్వాల పట్టణానికి చెందిన కీర్తిశేషులు కరాటే శ్రీను 25వ వర్ధంతిని పురస్కరించుకుని కరాటే సత్యం, బంగారు శంకరయ్య ఆధ్వర్యంలో అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్ గంజిపేట శంకర్ హాజరై పాఠశాలలో విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా కరాటే సత్యం బంగారు శంకరయ్య మాట్లాడుతూ కరాటే శ్రీను యొక్క 25వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ పాఠశాలలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని, కీ.శే.కరాటే శ్రీను ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తు గత 25 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ఈ పాఠశాలలో అన్నదాన కార్యక్రమంలో నిర్వహించుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, రాఘవేంద్ర చారి, హనుమంతు, సత్యం, సందీప్, గంజిపేట రాము, బాలరంగడు, జలాల్, అనిల్, ఆకాశ్, తదితరులు ఉన్నారు.

## ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి




**మాగనూరు,జులై 17 ప్రభాతవార్త :** ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు నేడు ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇవ్వనున్నట్లు ఆశా ఆర్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ప్రాథమిక వైద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మాగనూరు, కృష్ణ మండలాల ఆశ కార్యకర్తలు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు, ఆశ వర్కర్ల యూనియన్ మండల కార్యదర్శి కృష్ణవేణి, ఆశమ్మ, నరసమ్మ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ



**కల్వకుర్తి, జూలై 17 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం గుండూరు గ్రామ శివారులోని దుందుభి వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు మంగళవారం రాత్రి పోలీసులు దాడులు నిర్వహించి 5ట్రాక్టర్లను పట్టుకొని కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లపై బుధవారం ఎస్ఐ మాధవరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఊపేక్షించేది లేదని, ఆక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## పెద్ద పీర్లను దర్శనం చేసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**అమరచింత జులై17 ప్రభాతవార్త:**అమరచింత మున్సిపల్ కేంద్రంలోని గత పది రోజులుగా వివిధ మసీదులలో కొలువుదీరిన పీర్లను బుధవారం చివరి రోజున మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పెద్ద పీర్లకు దట్టీలు సమర్పించి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కుల మతాలకతీతంగా శాంతియుత వాతావరణంలో మోహరం వేడుకలను జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, ఆత్మకూర్ మార్కెట్ మాజీచైర్మన్ ఎస్ఏ రాజు, ఆత్మకూర్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, ఆత్మకూరు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్, షంషీర్, కోరి శ్రీనివాసులు, రమేష్ ముదిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి

**అయిజ జులై17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2 లక్షల రైతు రుణమాఫీని చేసి రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణ పాత బస్టాండులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న మాట నిలబెట్టుటకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జులై 18 తారీకు నుండి ఆగస్టు 15 లోపు విడతలవారీగా పూర్తి స్థాయిలో రైతులందరికి రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గత 10 ఏళ్లుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం 31 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేస్తుందన్నారు. రెండు పర్యాయాలు పది సంవత్సరాలుగా ప్రభుత్వంలో ఉన్న టిఆర్ఎస్ 28 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసి రైతుల ఉసురు పోసుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల్లోనే 31 వేల కోట్ల రుణమాఫీతో రైతుల రుణం తీర్చుకుందన్నారు. రైతుల అభివృద్ధిని కోరి రైతు సుస్థిరతకై నిజమైన రైతుకు ఏలాంటి ఆంక్షలు లేకుండా పాసుబుక్కు గలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ వస్తుందన్నారు. ప్రతిపక్షమైన బిజెపిని విమర్శిస్తూ బిజెపి ప్రభుత్వం పీఎం కిసాన్ పథకంకు 18 నియమనిబంధనలు పెడితే తప్పు కాదు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీకి చూపిన మార్గదర్శకాలను తప్పు పట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సమావేశంలో కౌన్సిలర్ రాణిమ్మ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దిలేటి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉత్తనూర్ జయన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుఉత్తనూర్ జయన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాలిరెడ్డి, జిల్లాలీగల్ సెల్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిఫిరోజ్, మహిళాఅధ్యక్షురాలు సులోచనమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్. శ్రీధర్, మేకలనాగిరెడ్డి, జిల్లాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, పాండురంగబిసి సెల్ పట్టణ అధ్యక్షులు బసవరాజు, శంకర్ గౌడ్, కృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హరిత వనాల ఏర్పాటు బాధ్యతగా స్వీకరించాలి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై17 ప్రభాతవార్త:** స్వచ్ఛమైన గాలిని పీల్చుతూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించేందుకు ప్రతి ఒక్కరు పరిస రాల్లో మొక్కలు నాటి హరితవనాలను పెంచాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి కోరారు. బుధవారం తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో హరితవనాలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాల భారిన పడుతున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో మొక్కలు నాటడంతో పాటు హరితవనాలపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచడమే లక్ష్యం గా భావించి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రధాన రహదారిపై గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను స్వచ్ఛంద సంస్థలు స్థానిక ప్రజా ప్రతినిధులు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

హరితవనంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి →

## కులమతాలకతీతంగా పండుగలు నిర్వహించుకోవాలి



పీర్లకు దట్టీలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, జూలై 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కులమతాలకతీతంగా పండుగలు నిర్వహించుకోవడం మన సంప్రదాయమని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. బుధవారం తిమ్మాజిపేటలో నిర్వహించిన మొహర్రం పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని పీర్లకు దట్టీలు సమర్పించి ప్రత్యేక ఫాతిహా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమతాలు ఒక్కటేనని, కులమతాలకు అతీతంగా పేదలందరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా తాను పని చేస్తున్నట్లు తెలిపారు. పేద ముస్లింలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామాలాభివృద్ధికి తోడ్పడాలన్నారు. పీర్ల చావిడి వద్ద నిర్వాహకులు ఎమ్మెల్యేకు మలిద తీర్థప్రసాదం అందించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

## నిందితులను పట్టుకుంటాం

నారాయణపేట డీఎస్పీ ఎన్. లింగయ్య




మాట్లాడుతున్న డీఎస్పీ లింగయ్య

**మక్తల్, జులై 17 ప్రభాతవార్త:** పట్టణంలో ఇటీవల వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో విగ్రహాలను ధ్వంసం చేసిన నిందితులను త్వరలోనే గుర్తించి పట్టుకుంటామని నారాయణపేట డీఎస్పీ ఎన్. లింగయ్య తెలిపారు. బుధవారం ఆయన మక్తల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ విగ్రహాల ధ్వంసం చర్య చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికే నిందితులను గుర్తించేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. నింది తులు ఎంతటి వారైనప్పటికి శిక్ష తప్పదన్నారు. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అసత్య ప్రచారాలను ప్రచారం చేసే వారిపై కూడా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో మక్తల్ సిఐ జి. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఏకాదశి ఉత్సవాలు

తిరుమలనాథస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు





**చిన్నంబావి, జులై 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాలలో ఏకాదశి ఉత్సవాలు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. పెద్దదగడ గ్రామంలో పురాతన ఆలయమైన తిరుమలనాథ స్వామి దేవాలయంలో నరసింహచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని పలు శివాలయాల్లో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బహుజన వీరుడు పండగ సాయన్న



**జడ్చర్ల, జులై 17 ప్రభాతవార్త:** సమాజంలో పేదరికంతో అలమటిస్తున్న ప్రజల హక్కుల కోసం పోరాడిన బహుజన వీరుడు పండగ సాయన్న జీవితం యావత్ తెలంగాణ ప్రజానీకానికి స్ఫూర్తిదాయకమని బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ అన్నారు. పోరాట యోధుడు పండుగ సాయన్న జయంతి సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో పండగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలోని మెరుగోనిపల్లి గ్రామంలో పుట్టిన పండగ సాయన్న నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి పేదలకు అండగా నిలిచి అన్నార్తులకు అన్నం పెట్టిన మహానుభావుడని కొనియాడారు. సాయన్న ఒక ప్రాంతానికి పరిమితం కాదని, ఆయన ఖ్యాతిని మరింతగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గోనెల రాధాకృష్ణ, రామస్వామి, కట్ట మురళి సురభి విజయ్‌కుమార్, సురభి రాము, సందీప్, తరుణ్, భరత్, కార్తీక్, సునీల్, భానుప్రకాష్, వీరేష్ పాల్గొన్నారు.

## ఏకలవ్యుడి స్ఫూర్తితో ముందుకు సాగాలి

\- ఎంపి డికె అరుణ



**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 17 ప్రభాతవార్త:** ఏకలవ్యుడి స్ఫూర్తి తో ఈనాటి యువత ముందుకు సాగాలని ఎంపి డికె అరుణమ్మ పిలుపునిచ్చారు. ఆయన జయంతిని పురస్కరించుకుని మహబూబ్ నగర్‌లోని పద్మావతి కాలనీలోని ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డికె అరుణ మాట్లాడుతూ నేటి యువత ఏకలవ్యుడి స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. అకుంఠిత దీక్షతో విద్యాబుద్ధులు నేర్చుకుని గురుభక్తి చాటాలన్నారు. అప్పుడే నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోగలుగుతారన్నారు. బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు పద్మజారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**మహబూబ్‌నగర్, జులై17 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లోని శ్రీవెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో 2003,04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీవిష్ణు ఏసీ కన్వెన్షన్ హాల్‌లో 2003,04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకుని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యనభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. రెండు దశాబ్దాల తర్వాత ఈ పాఠశాలలో తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం తమకు విద్యను బోధించిన పాఠశాల హెచ్ఎం సత్యం, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మయ్య, ఉపాధ్యాయులు బాల్‌రాజ్, రాధ, రహమాన్ శ్రీధర్, నాగరాజు, సాగర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వాహకులు ఎం. విష్ణువర్ధన్, మధుచారి, అహ్మద్, మురళీ, నరేష్, అమరేందర్, ఓంప్రకాష్, జావిద్, ప్రణీత, ప్రజ్ఞ, స్వాతి, అలేఖ్యలతో పాటు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహర్రం పండుగ వేడుకలు















**గద్వాల ప్రతినిధి, జులై 17, ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గ మల్దకల్ మండలం పరిధిలోని సద్దలోని పల్లి గ్రామంలో, అదేవిధంగా గద్వాల పట్టణంలోని గంజిపేటలో మొహర్రం పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా పీర్లను దర్శించుకొని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు, గంజిపేట ప్రజలు ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీకృష్ణ దేవాలయం శ్రీకృష్ణ స్వామిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించి ఎమ్మెల్యే స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ కార్యకర్త ఇంటికి వెళ్లి తేనేటీవిందు స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకి శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలు, హిందువులు కలిసి, మెలిసి సోదర భావంతో నిర్వహించుకొని గ్రామాలలో పేర్ల ఊరేగింపు లో ప్రజలందరూ ప్రజల మధ్య ఐక్యతను సఖ్యతను గంగా, జమునా తేహాజీబ్ జరుపుకోవాల న్నారు అల్లా ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గ ంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో. ఆయురారోగ్యలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాను కోరుకోవడం జరిగినది. ఈకార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పిటీసీ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూం కృష్ణరెడ్డి గోపాల్ రెడ్డి. అజయ్ నారాయణ, రామకృష్ణ రాంగోపాల్, వీరేష్ నాయక్ రాం గోపాల్, బాసు రాముడు, ప్రవీణ్, మహేష్, కౌన్సిలర్, ప్రియాంక, ఇమ్రాన్, మైనారిటీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత జులై 17 ప్రభాతవార్త:** కుల మతాలకతీతంగా జరిగే మొహరం వేడుకలు బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో ప్రజలు మొహరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. హసన్ హైస్సేన్ సవారి సందర్భంగా మఖ్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి పెద్ద పీర్ల మసీదులో పీర్లకు డట్టీలు పూలు సమర్పించారు. అలాగే బుధవారం ఉదయం జరిగిన హుస్సేన్ హసన్ సవారి సందర్భంగా పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజ్‌గౌడ్ పీర్లకు ప్రత్యేకంగా దివిటీ పట్టి హుస్సేన్ హసన్ పీర్ల ఊరేగింపులో పాల్గొన్నారు. అలాగే పెద్ద పీర్ల సవారి సందర్భంగా కోలాటం, బొడ్డెమ్మలు, డోలు వైద్యాల మధ్య అమరచింత పట్టణంలో వేలాది మందితో హసన్ హూస్సేన్ల పీర్ల ఊరేగింపు భారీగా కొనసాగింది. మొహరం వేడుకలను ప్రజలందరూ మతాల కతీతంగా జరుపుకుంటున్న సందర్భంగా ప్రజలందరికి మొహరం శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మఖ్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజు గౌడ్ పీర్లను కోరుకున్నారు. పెద్ద పీర్ల సవారి సందర్భంగా భారీ బందవస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ నాయకులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

**వెల్దండ, జులై 17 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్, కుప్పగండ్ల, కొట్ర, రాచూర్, అజిలాపూర్ గ్రామాల్లో మొహర్రం వేడుకలను బుధవారం పీర్ల చావిడి వద్ద తెల్లవారుజామున అలావ్‌ల వద్ద ఆటలాడి గ్రామంలో పీర్లను ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం పీర్ల చావిడి వద్దకు ప్రజలు చేరుకొని పీర్లకు దట్టీలు, మట్కీలు, మలిదలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాల్లో మొహర్రం పండుగ కులమతాలకతీతంగా నిర్వహించుకున్నారు. పండుగ వేడుకల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని ఎస్ఐ తెలిపారు.

**ఇటిక్యాల జులై 17 ప్రభాతవార్త:** మతసామరస్యానికి గుర్తుగా నిలిచే పండుగ మొహర్రం పండుగను బుధవారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మొహర్రం పండుగ సందర్భంగా మండల పరిధిలోని సాతర్ల గ్రామంలో ముస్లిం సోదరులు పెద్దలు. పిల్లలు, కోలాటాలు ఆటపాటలతో డప్పు చప్పుల మధ్య పీర్లను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగిస్తూ అనంతరం నిమజ్జనం చేసే కార్యక్రమం కొనసాగించారు. అలాగే మండల పరిధిలోని గార్లపాడు, కొండేరు, ఇటిక్యాల, మునగాల తదితర గ్రామాలలో ముస్లిం సోదరులు మొహరం పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుని పీర్లను ఊరేగిస్తూ అనంతరం నిమజ్జనం చేసే కార్యక్రమం చేపట్టారు.

**చిన్నచింతకుంట, జులై 17 ప్రభాతవార్త:** త్యాగానికి ప్రతీకగా నిలిచే మొహరం పండుగను మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని పీర్ల చావిడి వద్ద రాత్రి వేళలోల అలైబలై ఆడతూ యువకులుబొడ్డెమ్మలతో మహిళలతో సందడిగామారాయి. వారంరోజులపాటు ఆయా గ్రామాల్లో పీర్ల పండుగతో పండగ వాతావరణం సంతరించుకుంది. మహిళలు గోధుమరొట్టె, బెల్లంతో తయారుచేసిన మాలిజాను పీర్లకు నైవేద్యంగా సమర్పించిమొక్కులు చెల్లించుకున్నారు. బుధవారంతో మొహరం వేడుకలు ముగిశాయి.



## సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

**గద్వాల ప్రతినిధి జులై17 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మల్దకల్ మండలంలోని మల్లెందొడ్డి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. మల్దకల్ మండలానికి చెందిన ముగ్గురు లబ్దిదారులకు 51000 యాభై ఒక్క వేల రూపాయలు, మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజేశ్వరి తండ్రి నర్సింహారెడ్డికి చికిత్స నిమిత్తం 30000రూపాయల చెక్కును పోల్కంటిరెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డికి చికిత్స నిమిత్తం 10500 రూపాయల చెక్కును, ప్రసన్న తండ్రి చంద్రశేఖర్ రెడ్డికి చికిత్స నిమిత్తం 10500 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, కురుమన్న, రామాంజనేయులు, దౌలన్న, ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రైతు బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



రైతు బీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి జులై17 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల పరిధిలోని సంగాల గ్రామానికి చెందిన రైతు రాజు మరణించారు. వారి కుటుంబ సభ్యులకు భార్య లలిత ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అందజేశారు. రైతు బీమాద్వారా 5 లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఆపద స్థితిలో ఉన్న మమ్మల్ని ఆదు కున్నందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులురాధాకృష్ణన్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాముడు, కురుమన్న, నాగరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో మన వార్డు, మన శుభ్రత, మన ఆరోగ్యం కార్యక్రమం



18వ వార్డులో శ్రమదానం చేస్తున్న వార్డు ప్రజలు

**గద్వాల ప్రతినిధి జులై 17 ప్రభాతవార్త:** 18వ వార్డులో మన వార్డు, మన శుభ్రత, మన ఆరోగ్యం కార్యక్రమంలో వార్డు ప్రజలు, ముఖ్యంగ మహిళలు పాల్గొన్నారు. అందులో భాగంగా 18వ వార్డులో చంటి బృందం సహకారంతో కాలనీవాసులందరూ తొలి ఏకాదశిని పురస్కరించుకుని శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీవాసులు సిద్దిరామప్ప, బదరున్నిస, ఉద్యోగులు వీరన్న, రాజేశ్వరి, వెంకటేశ్, శ్రీధర్‌రెడ్డి, కృష్ణయ్య, వంశీ, అచల్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సాయన్న జయంతి వేడుకలు



**మక్తల్ టౌన్, జులై 17 ప్రభాతవార్త:** చరిత్ర మరిచిన వీరుడు, తెలంగాణ రాబిన్‌హుడ్ బహుజన పక్షపాతి పండగ సాయన్న జయంతి వేడుకలను బుధవారం మక్తల్ పట్టణంలోని ముదిరాజ్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు పండగ సాయన్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలానికి చెందిన పండగ సాయన్న అణగారిన వర్గాల కోసం పోరాడారని తెలిపారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, పేద ప్రజలకు సంపదను పంచి పెట్టాడని తెలిపారు. ఇప్పటికే పల్లెల్లో పండగ సాయన్న వీరోచిత గాథలు పాటల రూపంలో సజీవంగా ఉన్నాయని అన్నారు. పట్టణంలో అతి త్వరలో పండగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు బి. నర్సింలు, వాకిటి అంజయ్య ఆచారి, డా. శ్రీరామ్, తిరుపతి నర్సింలు, వల్లంపల్లి లక్ష్మణ్, కావలి ఆంజనేయులు, కర్నిగోపి, నర్సింహమూర్తి, శ్రీనివాస్, వాకిటి శ్యామ్, మామిళ్ళ పృథ్వీరాజ్, వాకిటి హన్మంతు, లొడ్డ అంజి, వాకిటి అశోక్, వాకిటి రమేష్, శ్యాంసుందర్, ఆనంద్, కల్లూరి గోవర్ధన్, వల్లంపల్లి మధు, వి. ప్రవీణ్, గురు, ఈసరి శ్రవణ్, రంకుల అంజి, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఎరుకలి సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి

**మక్తల్ టౌన్, జులై17 ప్రభాతవార్త:** పట్టణంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని కర్ని రోడ్డులో నియోజకవర్గ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్యుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతలు మాట్లాడుతూ ఏకలవ్యుడి త్యాగనిరతి ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ మొగులప్ప, అధ్యక్షులు రుద్రసముద్రం వెంకటయ్య, కర్ని వెంకటప్ప, డీసీఎం మొగులప్ప, నాగరాజు, లారెన్స్, మాగనూర్‌మండలంఅధ్యక్షులు భీమేష్, ఆశప్ప, కృష్ణ మండల అధ్యక్షులు హనుమంతు, గోపాల్, వెంకటేష్, శరణప్ప పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలు వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టం

(మొదటి పేజీ తరువాయి)

రైతుబంధు రుణాన్ని పూర్తి చేస్తామన్నారు. అంతకు ముందు వన మహోత్సవంలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. అదే విధంగా కడ్తాల్ మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జమ్ములబావితాండలో మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో కలిసి పర్యటించి 26 మంది చెంచు రైతులకు బోరు మోటార్లను అందించారు. కస్తూర్బా విద్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రులను ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. కస్తూర్బాగాంధీ విద్యాలయ ప్రారంభోత్సవ వేడుకల్లో విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పొల్యూషన్ కమిటీ సభ్యులు బాలాజీసింగ్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్‌గుప్త, జిల్లా కలెక్టర్ శశాంక్, అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, ఆర్డీఓ సూరజ్‌కుమార్, విద్యాధికారి సుసింధర్‌రావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామేశ్వరిదేవి, ఎంఈఓ సర్దార్‌నాయక్, తహసీల్దార్ ముంతాజ్‌బేగం, పాఠశాల ప్రిన్సిపల్ అనిత, ఏటీడీఓ వెంకటయ్య, పీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడురు శ్రీనివాస్‌రెడ్డి, ఆయా మండలాల మాజీ ప్రతినిధులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల సమస్యల పరిష్కారానికి పెద్దపీట

**- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**



విద్యార్థినులకు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై17 ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే పెద్దపీటగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని నాగనూల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా నూతన భవన నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని పలు పాఠశాలల నూతన భవన నిర్మాణాల ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

చేసేందుకు దాతల సహకారాన్ని కోరడం జరిగిందని, వారు కూడా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో పలు పాఠశాలల భవన నిర్మాణాలు చేపడుతామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభరాణి గురుకుల విద్యాలయంలో తాగునీటి సమస్య, మూత్రశాలల సమస్య నెలకొని ఉందని, వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరగా..వాటన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదే విధంగా విద్యార్థినులకు ఎమ్మెల్యే పుస్తకాలను అందించారు. కస్తూర్బా పాఠశాల భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేను విద్యార్థులు స్వాగతం పలుకగా... ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**బిజినేపల్లి,జులై 17 ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలను పరామర్శించి ఎమ్మెల్యే డా.కూచుకుల్ల రాజేష్‌రెడ్డి వారికి భరోసా కల్పించారు. మంగనూరు గ్రామంలో జైపాల్, వెంకటయ్య, ఇటీవలే గుండె సంబంధిత సర్జరీ చేయించుకున్న మాజీ ఎంపిటిసి కటికె బాలరాజులను ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయా ఆసుపత్రుల్లో వారు పొందిన వైద్య పరీక్షలు ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తానుఉన్నానని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి, మాజీ జడ్పీటిసిపరశురాములు,మిద్దె రాములు, మల్లికార్జున్‌రెడ్డి,



కాంగ్రెస్ కార్యకర్తల ఆరోగ్య విషయాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

బాబు, జాలం నాగయ్య, మేకల మాసయ్య, కృష్ణయ్య, బొడ్డు శ్రీరాములు,కొంగిరి రాములు, శివ,నరేష్,శ్రీను నజీర్, ఈశ్వర్, పాషా తదితరులు ఉన్నారు.

# పట్టణాభివృద్ధికి వ్యాపార సముదాయాలు అలంకారప్రాయం

- పట్టణ స్వర్ణకారులకు ఇబ్బంది రాకుండా చూసుకోవాలి
- చందన బ్రదర్స్ వ్యాపార సముదాయ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి టౌన్ జులై17 ప్రభాతవార్త:** అభివృద్ధి చెందుతున్న పట్టణాలకు వ్యాపార సముదాయాలు అలంకారప్రాయంగా నిలుస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన చందనా బ్రదర్స్ వారి జ్యుఎలరీ, వస్త్ర మందిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా





చందన బ్రదర్స్ వారి జ్యువెలరీ, వస్త్ర మందిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణం మొదటినుంచి బంగారు వ్యాపారానికి ఎంతో ప్రాముఖ్యత గాంచిందని ఇలాంటి పట్టణంలో ఏళ్ల తరబడి వ్యాపారం చేసే స్వర్ణకారులకు ఇబ్బందులు లేకుండా సమన్వయంతో వ్యాపారాన్ని కొనసాగించాలని చందనా బ్రదర్స్ యాజమాన్యానికి ఎమ్మెల్యే సూచించారు.వ్యాపార సముదాయంలోను స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్యపై దర్యాప్తు

- ఘటనా స్థలాన్ని పరిశీలించినఐజి సత్యనారాయణ
- మంత్రి జూపల్లి అభ్యర్థనతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

**చిన్నంబావి,జులై17 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో మే 23న జరిగిన బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్యా సంఘటనపై దర్యాప్తు త్వరగా చేపట్టి నివేదిక సమర్పించాలని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించడంతో శ్రీధర్‌రెడ్డి హత్య మరో సంచలనం రేకెత్తిస్తుంది. బుధవారం మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామాన్ని స్పెషల్ జోన్ ఐజి సత్యనారాయణ ఆధ్వర్యంలో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత 50 రోజులుగా ఈ సంఘటనపై విచారణలో పురోగతి లేకపోవడంతో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఐజి సత్యనారాయణ తెలిపారు. హత్యా విషయంలో పలు కోణాల్లో దర్యాప్తు కొనసాగుతుందని, జిల్లా ఎస్పీ, డీఎస్పీ, ఇద్దరు సిఐల ఆధ్వర్యంలో కేసును చేదించడానికి టీం ఏర్పాటు చేశామని అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన డిఐజిల సమావేశంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా, ముఖ్యమంత్రి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఐజి

ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించడంతో అందులో భాగంగా సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు. త్వరలోనే ఈ హత్యలో పాల్గొన్న ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, దోషులను పట్టుకొని శిక్షించడం ఖాయమని అన్నారు. ప్రత్యేక స్పెషల్ టీంతో కేసును చేధించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కేసు విషయంలో ఇన్వెస్టిగేషన్ పూర్తయ్యే వరకురాజకీయ నాయకులు సంయమనం పాటించాలని అన్నారు. కార్యక్రమంలో ఐజి సత్యనారాయణ, డిఐజి చౌహాన్, ఎస్పీగిరిధర్, ఆత్మకూర్ సిఐవెంకటేశ్వర్లు, వనపర్తి సిఐ నాగభూషణ రావు, ఎస్సై రమేష్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## బహుజన వీరుడు పండగ సాయన్న

(మొదటి పేజీ తరువాయి)

సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, బెక్కం జనార్ధన్, మారేపల్లి సురెందర్‌రెడ్డి, బుద్దారం సుధాకర్‌రెడ్డి, పెద్ద విజయ్‌కుమార్, లక్ష్మణ్ యాదవ్, మహెందర్, కృష్ణయ్య, పండ ుగ సాయన్న విగ్రహావిష్కరణ కమిటి అధ్యక్షుడు పల్లెమూరి యాద య్య, మైత్రి యాదయ్య పాల్గొన్నారు.

**సాయన్న ఆశయ సాధన అందరి బాధ్యత : ఎంపీ డీకే అరుణ**

నిరుపేదల ఆశాజ్యోతి, అట్టడుగు వర్గాల ఆత్మ బంధువు పండగొల్ల సాయన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ పిలుపునిచ్చారు. పండగ సాయన్న జయంతి సందర్భంగామహబూబ్‌నగర్‌పార్లమెంట్ పరిధిలోని హన్వాడలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పండగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ నిరుపేదల పక్షాన అలుపె రగక పోరాటాలు చేసిన మన పాలమూరు ముద్దుబిడ్డ పండగ సాయన్న ఖ్యాతి చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## రేపు గద్వాల, ఎల్లుండి నారాయణపేటలో ఎంపి డికె అరుణ పర్యటన

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 17 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ ఎంపీగా గెలుపొందిన తర్వాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో డీకే అరుణ పర్యటిస్తున్నారు. ఈమేరకు శుక్రవారం సొంత గడ్డ గద్వాలలో పర్యటించనున్నారు. ఎస్‌వీ ఈవెంట్ హాల్‌లో నిర్వహించే జోగులాంబ గద్వాల జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొంటారు. అదేరోజు గద్వాలలో బస చేయనున్నారు. అదేవిధంగా శనివారం నారాయణపేటలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని లక్ష్మీబ్యాంకెట్ హాల్‌లో నిర్వహించే సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

## పంటరుణమాఫీ చారిత్రాత్మకం

(మొదటి పేజీ తరువాయి)

హయాంలో ఏకకాలంలో రైతులకు రూ. లక్ష రుణాలు మాఫీ చేయడం జరిగిందని, ఇప్పుడు ఏకంగా రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. రుణమాఫీ ప్రక్రియలో భాగంగా నేడు లక్షలోపు రుణాలకు సంబంధించి నేడు రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. మిగతావి తర్వాత రోజుల్లో రుణమాఫీ అవుతుందన్నారు. రుణమాఫీకి రేషన్‌కార్డు ప్రామాణికం కాదని, రైతు పాస్‌బుక్ ఆధారంగానే ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని విస్మరించిన బిజెపి పార్టీ నాయకులు రుణమాఫీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్‌ఎస్ ఓట్లతో గెలిచిన ఇక్కడి ఎంపి రైతు రుణమాఫీపై విమర్శలు చేయడం సరికాదన్నారు. బిజెపి చాలా రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, అక్కడ రైతు రుణమాఫీ చేశారా అని ప్రశ్నించారు. రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకొస్తే కాంగ్రెస్ పార్టీ, రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తే రద్దు చేశారని గుర్తు చేశారు. రైతు బిడ్డగా, ఎమ్మెల్యేగా గర్వపడుతున్నట్లు తెలిపారు. రుణమాఫీ సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టే సంబరాల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు అరవింద్‌రెడ్డి, చంద్రశేఖర్, అజ్మత్ అలీ, ఫయాజ్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 'రుణమాఫీ' సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

జమ కానున్నాయని కలెక్టర్ తెలిపారు. గురువారం సాయంత్రం 4 గుంటలకు రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల్లో హాజరైన రైతులతో హైదరాబాద్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో మాట్లాడుతారని, జిల్లాలోని ప్రతి రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబురాలు కూడా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతు రుణమాఫీ వేడుకలకు జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆయా నియోజకవర్గాల రైతు వేదికల్లో హాజరు కానున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ బుధవారం సాయంత్రం తెలిపారు.

## ఘనంగా తొలి ఏకాదశి పూజలు



**వెల్దండ, జులై 17 ప్రభాతవార్త:** పండుగల్లో వచ్చే తొలి పండుగ ఏకాదశి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉపవాస దీక్షలు ఉండి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుండాల అంబరామలింగేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు.వెల్దండ మండల కేంద్రంలోని శ్రీ పాండురంగనాయక దేవాలయంలో భక్తులు వ్రతాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు.



ఆషాడ మాస ఏకాదశి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

**మక్తల్,జులై 17 ప్రభాతవార్త:** ఆషాడ ఏకాదశి సందర్భంగా బుధవారం పూజలు నిర్వహించారు. భవసార క్షత్రియ సమాజ్ మహిళా కమిటి అధ్యక్షురాలు రంజన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలో ఆషాడమాసంలో వచ్చే ఏకాదశి రోజు ఉపవాస దీక్ష నిర్వహించి సాయంత్రం ఏడు గంటలకు అమ్మవారి దేవాలయంకు అందరు మహిళలు కలిసి చేరుకుని ఉపవాస దీక్ష విరమిస్తామని ఆమె తెలిపారు. ఆషాడ మాసంలో వచ్చే ఏకాదశి మహారాష్ట్రలోని పాండురంగ స్వామి ఎక్కు భక్తులు కొలుస్తారని అలాగే తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉన్న వెంకటేశ్వర స్వామి కూడా కొలుస్తారు. ఏకాదశి చాలా మహిమ ఉంటుంది. మహిళలు ప్రతి ఒక్కరు కూడా ఉపవాస దీక్షలు చేపట్టి సాయంత్రం అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాస దీక్ష విరమించామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో భవసార క్షత్రియ సమాజ్ మహిళా కమిటి వైస్ ప్రెసిడెంట్ మహేంద్రకార్, విజయలక్ష్మి, సెక్రెటరీ లప్లీ అనసూయ, చైల్డ్ సెక్రెటరీ నిమ్కర్, మాధురి, కోశాధికారి బోర్డు కె.సరిత, విజయలక్ష్మి, కాలిత్కర్ అనిత, నీంకర్ సావిత్రి, అలాగే మహిళా కమిటి సభ్యురాలు రేణుకభాయ్, బొడికే కృష్ణవేణి, తేల్కర్ మనిషీ, ప్రియాంక, బాసుకర్, అశ్విని, క్షీరసాగర్, మీనాక్షి పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం వేడుకలు



చెల్లపాడులో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కళ్యాణ్‌కుమార్

**చిన్నంబావి,జులై 17 ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహరం వేడుకలు మండల పరిధిలోని పెద్దమారూర్, చెల్లెపాడు, వెల్టూరు, పెద్దదగడ తదితర గ్రామాలలో మొహరం పండుగను ఘనంగా నిర్వహించారు. పీర్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించి గ్రామాలలో పురవీధుల్లో ఊరేగింపులు చేసి ఉత్సవాలు నిర్వహించారు. చెల్లెపాడు గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు గ్రామంలో వైభవంగా జరుగుతున్న మొహరం పండుగ ముగింపు ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్‌కుమార్ పాల్గొని పీర్లకు కొబ్బరికాయ కొట్టి ఆశీర్వాదం పొందారు. పలు గ్రామాల్లో పీర్ల దగ్గర వచ్చిన భక్తులు కోరిన కోరికలు నెరవేరుతాయనే నానుడి ప్రజల్లో ఉందని ఇక్కడికి తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి అనేకమంది ప్రజలు తరలివచ్చి వారి మొక్కులను తీర్చుకుంటారని వారన్నారు. కార్యక్రమంలో మండలంలోని వివిధగ్రామాలలో గ్రామపెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు.

# పదవి ప్రజలు పెట్టిన బిక్ష

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి జులై 17 ప్రభాతవార్త:** వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ అన్నదాతల శ్రేయస్సు, అభివృదే, ధ్యేయంగా ప్రతి ఒక్కరం పని చెద్దామని రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజు మూడు గంటల సమయాన్ని కేటాయించి వారి సమస్యలను పరిష్కరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. చిన్నచిన్న తూములు పెట్టి నీళ్లు మేమే తెచ్చామని చెప్పుకుంటే గత 70 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో కట్టిన ప్రాజుక్టుల మాటేమిటి బుధవారం వనపర్తి మార్కెట్ యార్డులో నూతనంగా నియమితులైన అధ్యక్ష ఉపాధ్యక్ష డైరెక్టర్‌ల ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతు శ్రేయస్సునే పరమావధిగా భావించి రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని గురువారం మధ్యాహ్నం నాటికి లక్ష రూపాయల వరకు రుణాలున్న ప్రతి రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ అవతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొదటి వారంలో రూ.లక్ష యాభై రెండో వారం రెండు లక్షల వరకు రుణమాఫీ అవతుందని రైతులెవ్వరు అధైర్య పడకూడదని రుణం తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. రుణమాఫీ అమలు అవుతుందా అన్న కొందరు నాయకులకు రేపు మధ్యాహ్నం లోగా సమాధానం దొరుకుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన విధంగా ఆగష్టు 15వ తేదీలోపే అందరూ రైతులకు రుణమాఫీ చేసి మేమే నీళ్లు తీసుకువచ్చామన్న విధంగా ప్రచారం చేసిన గత పాలకులకు 70 ఏళ్ల చరిత్రలో రైతు శ్రేయస్సు కోసం కట్టిన నాగార్జున సాగర్ కోయిల్ సాగర్ శ్రీశైలం ప్రాజెక్టు సరళ సాగర్ జూరాల లాంటి ఎన్నో ప్రాజెక్టులు సమాధానం చెబుతాయని ఆయన అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి కట్టిన ఒకే ఒకే కాలేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిపోయిన సంగతి అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు ప్రజాప్రతినిధులుగా తాము అనుభవిస్తున్న పదవులన్నీ నియోజకవర్గ ప్రజలు పెట్టిన భిక్ష అని వారి శ్రేయస్సు కోసం పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొదట ఆయన మార్కెట్ యార్డ్‌నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఛాంబర్ లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి డైరెక్టర్లు అందరినిశాలువాతో సన్మానించిఅభినందించారు. కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కోలాహలంగా ప్రమాణ స్వీకారం



మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఆగుపోగు సురేష్

**వనపర్తి రూరల్ జులై 17 ప్రభాతవార్త:** వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకార మహోత్సవం కోలహలంగా సాగింది. నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం శోభాయమానంగా సాగింది. అందులో భాగంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమించబడిన ఆగుపోగు సురేష్ బుధవారం ఉదయం దళితవాడలోని కర్రెమ్మ, పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కాలనీ పెద్దలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుండి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు వెళ్లిన ఆగుపోగు సురేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ఎమ్మెల్యే మేఘారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బాపనపల్లి వెంకటేష్, కాలనీ వాసులు ద్వారపోగు యాకోబు, గంధం బుచ్చన్న, గడ్డం కృష్ణయ్య, గజ్జల రాజు, విశ్వం బాబు, బంకలి ఆంజనేయులు, సామెల్, కోయిలకొండ ఉదయ్ పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై నరేందర్

**ఆత్మకూర్ జులై 17 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలతోపాటుగా అందరూ కూడా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూర్ ఎస్సై నరేందర్ విజ్ఞప్తి చేశారు బుధవారం రోజు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాల మోసగాళ్లు విపరీతంగా ప్రజలను దోచుకోవడం మొదలు పెట్టారని మీ మొబైల్ ఫోన్లకు ఎలాంటి సమాచారం వచ్చినా స్పందించకూడదని ఎస్సై సూచించారు. అంతే కాకుండా పలు రకాల మాయ మాటలు చెబుతూ మీ బ్యాంక్ అకౌంట్లకు సంబంధించిన ఓటీపీ చెప్పాలంటూ మీకు లాటరీ తగిలిందని పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని ప్రజలను మభ్య పెట్టేందుకు సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తారని ఆయన అన్నారు. మీకు ఎలాంటి పరిచయం లేని ఫోన్ కాల్స్ వచ్చినా కూడా రిసీవింగ్ చేసుకోవడంలో చాలా జాగ్రత్తలు వివరించాలని అనుమానం వచ్చిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనగా పోలీస్ సిబ్బంది ఏఎస్సై రోషన్న బాలరాజు స్వర్ణలత పాల్గొన్నారు.

## పెత్తందారు వ్యవస్థను రూపుమాపిన ధైర్యశాలి పండుగ సాయన్న

- బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్‌సాగర్



**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 17 ప్రభాతవార్త:** ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేసి ఆకలితో అలమటించే ప్రజల కోసం సంపన్నుల ఇండ్లపై పడి గోదాములను పగులగొట్టి ధాన్యం బస్తాలను బయటికి తెచ్చి పేద లకు పంచి పెట్టిన సాయన్న పెత్తందారు వ్యవస్థను రూపుమాపిన ధైర్యశీలి పండగ సాయన్న అని బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ అన్నారు. బుధవారం పండగ సాయన్న జన్మదినం సందర్భంగా బిసి సమాజ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలోని గ్రీన్ బెల్టులో గల ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు,బలహీన వర్గాల పక్షాన అనునిత్య పోరాడిన తెలంగాణ రాబిన్‌హుడ్, పాలమూరు ముదిరాజ్ ముద్దుబిడ్డ పండగ సాయన్న అని కొనియాడారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకుడు ఆశన్న ముదిరాజ్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహెందర్, బిసిసమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, కుల సంఘ నాయకులు యాంకి రమేష్ పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ

**హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోనెల రమేష్**



**రాజాపూర్,జులై 17 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని, ఇది రైతన్నలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఆగస్టులో రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారని గుర్తు చేశారు. ఆ క్రమంలో రుణమాఫీకి సంబంధించిన మార్గదర్శకాలను సోమవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిందని లక్ష రూపాయల వరకు గురువారం రుణమాఫీ అవుతుందని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ వర్తిస్తుందని, గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు, బ్రాంచ్‌ల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.ఈ పథకం అమలుతో రైతన్నలు ఎంతో సంతోషపడుతున్నారని,రానున్న రోజుల్లో అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

**మండల అన్ని గ్రామాల రైతులు పాల్గొని విజయవంతం చేయాలి**

**వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్**



**చిన్నంబావి,జులై 17 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీకి సంబంధించిన పథకంలో నేటి నుండి లక్షలోపు రుణాలు కలిగిన రైతులకు మాఫీ ప్రారంభం కావడం జరుగుతుందని, అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంబరాలు నిర్వహిస్తుందని మండల పరిది. లోని దగడపల్లి రైతు వేదికలో జరిగే సంబరాల ఉత్సవాలను నేడు మధ్యా హ్నం 3 గం.లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిచే నేరుగా రుణమాఫీ లాంఛనంగా ప్రారంభం, లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడుతారని రైతు వేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు, వీడియో కాన్ఫరెన్స్ దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడంజరుగుతుందని, రుణమాఫీ డబ్బులువిడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపుకోనున్నారని కార్యక్రమంలో అభ్యు దయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు సంబరాల్లో పాల్గొంటారని, కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరు కావాలని మండల ఏఓ డాకేశ్వర్‌గౌడ్ పిలుపునిచ్చారు.